# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 17 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## పకడ్బందీగా ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక అమలు



వివరాలు మెయిన్‌లో...

## వ్యాధుల నియంత్రణలో
# దోమల వృద్ధిని అరికట్టాలి



తరువాయి 6 లో...

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు జిల్లాలో వెక్టర్ బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలు, టిక్స్, ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో పారిశుద్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని, సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపర్చడం, నిల్వనీరు తొలిగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాలలో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టి నెలవారి ప్రణాళికలను అమలు చేయాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం... రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం...
### పోలీసు కమిషనర్ వెల్లడి



**ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్:**ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి ఒక్కరు కృసి చేయాలని పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. గురువారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో / అంబులెన్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ద్వారా రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సింగ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యంసేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ పోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతోపాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలన్నారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. కోవిడ్ సమయంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది మృతిచెందగా 2025 లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వలన 302 మంది తమ ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌తో ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి ప్రభుత్వం నుంచి ప్రోత్సహించుట కొరకు సహార్వీర్ పథకం కింద రూ. 25 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసే కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి జే. ఉమామహేశ్వరరావు, నిజామాబాద్ ఇన్‌చార్జి ఏసిపి రాజా వెంకటరెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ వినోద్, వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘువీర్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు ఇన్స్‌పెక్టర్ వివి. సుబ్బారావు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, జిఆర్‌పి ఎస్‌హెచ్‌వో లింబాద్రి, వన్ టౌన్ ఎస్ఐ సుమలత, 34వ డివిజన్ కార్పొరేటర్ బంటు ప్రీతి ప్రవీణ్ కుమార్, ఆటో డ్రైవర్లు, అంబులెన్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న



### అదనపు డిజిపి డాక్టర్ అనిల్ కుమార్

**ప్రజాపక్షం/మావల:**అతివేగం కంటే ప్రాణమే మిన్న అని అదనపుడిజిపిడాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా అతివేగంతో ప్రమాదానికి గురైన ఒక కారును గుడిహత్నూర్ సమీపంలో ప్రజల అవగాహన కోసం ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. దీనిని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేగం వల్ల కలిగే భయంకర పరిణామాలను ప్రజలు ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు అతి వేగం, రాంగ్ రూట్ ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్ వంటివి మానుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి అఖిల్ మహాజన్, అదనపు ఎస్‌పిమౌనిక, డిఎస్‌పిలు శ్రీనివాస్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను 100% సాధించడంలో సెర్ప్ సిబ్బంది కృషి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** స్వశక్తి సంఘాల ఆదాయాభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను 100% సాధించడానికి సెర్ప్ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సెర్ఫ్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘాల కవరేజ్‌లో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు సిబ్బందిని అభినందించారు.ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లాను ముందంజలో ఉంచేలా అందరూ కృషి చేయాలని కోరారు.మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ ప్రాసెసింగ్ రుణాల గ్రౌండింగ్ ప్రక్రియను బ్యాంక్ మేనేజర్లతో సమన్వయం చేసుకుని వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి మండలంలో రుణాల లక్ష్యాలను పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జిల్లాలో మహిళ శిక్షణల సంస్థ విహాబ్ ఆధ్వర్యంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.విహాబ్ శిక్షణల కోసం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మహిళలను సమీకరించి శిక్షణలకు హాజరయ్యేలా సెర్ప్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బంది అందరూ సమన్వయంతో కృషి చేసి అన్ని అంశాలలో జిల్లాను అగ్రభాగంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.కాలిందిని, అదనపు డి.ఆర్.డి.ఓ బి.రవీందర్, డిపిఎంలు వెంకటరమణ,సంజీవ్,స్త్రీనిధి ఆర్ఎం దుర్గాప్రసాద్, ఏపీఎంలు,స్త్రీనిధి మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**కరీంనగర్ ఎస్ ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జూనియర్ ఆర్ట్స్ విభాగం విద్యార్థులు సీనియర్లకు ఎకోస్ ఆఫ్ మెమోరీస్ పేరిట వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు కళాశాల స్థాయిలో చక్కని క్రమశిక్షణతో పట్టుదలతో కృషితో ఉన్నతస్థాయికి చేరుకుని సమాజస్థాయికి చేరుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ టి.రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులు శ్రమతో కూడిన జీవితం కొనసాగిస్తూ తమ తలిదండ్రులను కలలు కన్న ఆశయాలు నెరవేర్చాలని కోరారు. అనంతరం జూనియర్, సీనియర్ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.మల్లారం శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఎసి సమన్వయకర్త డా.హర్ జ్యోతి కౌర్, కళాశాల ఏవో ఉమారాణి, సామాజిక శాస్త్రాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిగా ఎంపికైన అలయన్స్ క్లబ్ మెంబర్

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**అలయన్స్ క్లబ్ ఆఫ్ హుజురాబాద్‌కు చెందిన బత్తుల మానసకు జడ్జిగా ఎంపికై సంధర్బంగా అసోసియేషన్ ఆఫ్ అలెన్స్ క్లబ్ డిస్టిక్ 137ఏ ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ (వాసుదేవ హాస్పిటల్) మాట్లాడుతూ తన కృషి, పట్టుదలను కొనియాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఇట్టి ఉద్యోగం సాధించడంలో తల్లిదండ్రులు బత్తుల మనోజ్‌ను ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ నేతలు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, సుద్దపెల్లి ప్రసాద్, విద్యాసాగర్ రెడ్డి, పుల్లాల శ్యామ్, మాధవరాఉ, గాలిపెల్లి నాగేశ్వర్, కుమారస్వామి, అచీవర్స్ వెంకటేశ్వర్లు, సాయి లక్ష్మీ తదితరులున్నారు.

# కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా గుర్రం సుజిత్ రెడ్డి



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షునిగా పదో వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సుజిత్ రెడ్డిని కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా సుజిత్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి త్వరితగతిన కొనుగోలు వేగవంతం చేయాలని, కోతుల బెడదను శాశ్వతంగా నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలమైన చట్టాలు, శాసన నిర్ణయాలు చేస్తున్నాయన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని కొత్త చట్టాలు ముమ్మాటికి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలన్నారు. గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, విబిజీ రాంజీ పథకాన్ని తెచ్చారని ఈ చట్టం ఉపాధి కూలీల పొట్ట కొట్టే విధంగా ఉందన్నారు. రైతు వ్యతిరేక విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని తెచ్చారని, ఈ చట్టాలతో రైతు మెడపై ఉరితాడు బిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీలు ఎత్తివేసి, ఉచిత విద్యుత్ రద్దు చేసే కుట్రలో భాగమేనన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ఎప్పుడు లేనంతగా పెరిగిపోయిందన్నారు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు రెట్టింపు ఆదాయం సమకూర్చాలన్నారు. సీటు ప్లస్ 50 లెక్కగట్టి మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. మతోన్మాద ఏజెండాతో మనుధర్మ శాస్త్రన్ని ముందుకు తెచ్చే కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థలైన సిబిఐ, ఐటీ, ఈడి ఎన్నికల కమిషన్ తమ జేబు సంస్థలుగా బిజెపి వాడుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగాల కార్మికుల పై నిర్బంధ కాండ కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరమైనట్టు ముందస్తు అరెస్టులు చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే అక్రమ అరెస్టు లేనా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు బస్సు ఫ్రీ తప్ప ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు కాలేదు అన్నారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, బాలికలకు స్కూటీలు, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్, తదితర హామీలు నేటికీ నెరవేర్చలేదన్నారు. రాబోయే కాలంలో స్థానిక సమస్యలపై ఇంటింటికి వెళ్లి అధ్యయనం చేసి వాటి పరిష్కారంకై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రతి రోజు కోతుల దాడులతో అనేకమంది ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పంటలను ధ్వంసం చేస్తూ రైతులను ఆర్థికంగా నష్టం చేస్తున్నాయన్నారు. కోతుల బెడదను శాశ్వతంగా నివారించే పరిష్కార మార్గాలు వెతికి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల దాహార్తి తీర్చే చలివేంద్రాలు, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, బైరం సమ్మయ్య, సిహెచ్ రామస్వామి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు

## జిల్లా విద్యాశాఖ అధికారి శారద

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:**జిల్లాలో నిర్వహించనున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శారద సూచించారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సంబంధిత శాఖల అధికారులతో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏప్రిల్ 20 నుంచి 27 వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో మొత్తం 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద చట్టం వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయడానికి 163 BNS సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు విధుల్లో ఉండేలా చూడాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బందితో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం కల్పించాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్షా హాళ్లను ముందుగా శుభ్రపరచి శానిటైజేషన్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అదనంగా, సిట్టింగ్ స్క్వాడ్‌ల నియామకం, పరీక్షల పర్యవేక్షణ, సమాధాన పత్రాల భద్రత మరియు పంపిణీ వంటి అంశాల్లో సంబంధిత శాఖలు సమర్థంగా పనిచేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బందిని సమయానికి నియమించి, బాధ్యతలను స్పష్టంగా అప్పగించాలని, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శారద తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, పోలీసు,రెవెన్యూ, వైద్య,విద్యుత్, పోస్టల్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉల్లంపల్లి గ్రామ అభివృద్ధి పనులపై నిజనిర్ధారణ జరపండి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా చిగురుమామిడి మండల పరిధిలోని ఉల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న గ్రామ అభివృద్ధి పనులు సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించిందంటూ, అధికారుల పర్యవేక్షణ లేదని, వాటర్ క్యూరింగ్ లేదని అదే గ్రామానికి చెందిన 4వ వార్డు సభ్యుడు సయ్యద్ షరీఫ్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిన వ్యాఖ్యలను 8వ వార్డు సభ్యులు కోల రజిత చంద్రమోహన్ ఖండించారు. పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో చేపట్టిన పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఉద్దేశ్యపూర్వకంగా ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కొంత మంది వ్యక్తులు రాజకీయ లబ్ది కోసం తమపై తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని, ఇలాంటి ఆరోపణలు గ్రామ అభివృద్ధిని అడ్డుకోలేవని అన్నారు. ప్రజల్లో ఉండి బాధ్యత రహితంగా మాట్లాడడం బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల శంకర్, ఉపసర్పంచ్ కానవేని జితేందర్, 9వ వార్డు సభ్యులు కొత్త మధు, 5వ వార్డు సభ్యులు సుదగోని రమాదేవి, 2వ వార్డు సభ్యులు కోల ప్రభాకర్, గ్రామస్తులు కొండ పురుషోత్తం, జనవేని వెంకటేష్, అలువాల వెంకటస్వామిలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో మూడవ (3)స్థానం సాధించిన హర్షిణి

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యాలయ ఆవాస విద్యాలయం విద్యార్థిని గుడికందుల హర్షిని రాష్ట్రంలో మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. జాతీయ విద్యా విధానంలో శ్రీ సరస్వతి విద్యాపీఠాలు విలువలతో కూడిన విద్యలను అందిస్తుందని అందుకే ఇంటర్మీడియట్లో(470/467) హర్షిని ముందు ఉందని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, బచ్చు శివకుమార్, కనుమల గణపతి, దయ్యాల ప్రభాకర్, ఎక్కడి రఘుతం రెడ్డి, మెరుగు కృష్ణార్జున రావ్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మరియు ఆచార్యులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం బహిష్కరించిన సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/జమ్మికుంట :**మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని సర్పంచులు బహిష్కరించారు. సర్పంచ్ లకు అధికారు లు కనీస గౌరవం ఇవ్వడం లేదని సర్పంచ్ లు ఆగ్రహ వ్యక్తం చేశారు కూర్చోవడానికి వసతి కల్పించడం లేదని కనీసం మంచినీరు కూడా ఇచ్చే నాథుడే లేడని ఎందుకు సమావేశానికి పిలిచారని అవమానించేందుకే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారా అంటూ ఎంపీడీఓపై ఆగ్ర వ్యక్తం చేశారు. ఒదర్భంగా సర్పంచులు మాట్లాడుతూ అధికారులకు సర్పంచులు అంటే ఎందుకు చిన్న చూపు అని మేము ఏది అడిగినా స్పందించడం లేదని అధికారులు ఇలానే ప్రవర్తిస్తే వారిపై సరియైన సమయంలో గుణపాఠం చెప్తామని సర్పంచులు హెచ్చరించారు.

# వరల్డ్ ఆర్ట్ డే సెలబ్రేషన్స్‌కు హాజరైన సిఐ రామకృష్ణ గౌడ్

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్ట్ డేను జమ్మికుంట పట్టణంలోని రఘు ఆర్ట్ గ్యాలరీలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటికి కనిపించే అందాలన్నీ కుంచతో రంగులు అందమైన చి త్రాలకు రూపం దాల్చేవారే ఆర్టిస్టులను అభివర్ణించారు. సంగీతం, గానం , ఎన్నో కలలు ప్రజలను ఆనందింప చేస్తాయని అన్నారు. అదే విధంగా సీనియర్ ఆర్టిస్ట్ శిల్పా భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచంలో లి యోనార్డ్ డావిన్సీ అనే గొప్ప కళాకారుడు మోనాలిసా చిత్రాన్ని అద్భుతంగా గీసి అత్యంత విలువైన పెయింటింగ్ గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భువనేశ్వర్ (శ్రీ రామ్ ఆర్ట్స్), సీనియర్ ఆర్టిస్టులు వీరస్వామి (సిటీ ఆర్ట్స్) ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు ఆర్ట్స్) బ్రహ్మం (బ్రహ్మాస్) సంతోష్ (సంతు ఆర్ట్స్) సాయినాథ్ (మెర్సీ ఆర్ట్స్) కమల్ విశ్వ (కమల్) ఆర్ట్స్, సంపత్ చందు పాల్గొన్నారు.



# జమ్మికుంట, ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్‌లు మంజూరు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**పేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తుంది. ఇప్పటికే జమ్మికుంట ప్రభుత్వం ఆసుపత్రికి 15 లక్షలు కేటాయించగా, తాజాగా దవాఖానలో డయాలసిస్ సెంటర్ లను ప్రభుతం మంజూరు చేసింది.ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయి. జమ్మికుంట, డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు, వొడితల ప్రణవ్ కు విన్నవించగా,దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ విషయమై పలుమార్లు దృష్టికి తీసుకుళ్ళగా, దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అందించే వైద్య,విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా గురువారం ఆరివ్ ,అలైవ్ కార్యక్రమం భాగంగా ప్రభుత్వాసుపత్రిలో కంటి వైద్యులచే ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు జరిపించారు. భారీ వాహనాలు నడిపే చోదకులు ఎప్పటికప్పుడు కంటి వైద్య పరీక్షలు చేయించుకొని ప్రమాదాలకు కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాహన చోదకులు తదితరులున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో గురువారం నూతనంగా ఎన్నికైన గ్రామ ఉపసర్పంచ్ రాపల్లి మహేష్,వార్డు సభ్యులు బైండ్ల విశాల్, బత్తిని మనోజ్ చలివేంద్రాలను ఏర్పాటుచేశారు. గ్రామంలో గాంధీ సమీపంలో ఒకటి,గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఒకటి ఏర్పాటుచేసి గ్రామ విడిసి అధ్యక్షులు బైండ్ల సంజీవ్, పుప్పాల గజేందర్ ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసిన వీరిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంటం రమేష్, లింగంపల్లి గంగాధర్, మాజీ ఎంపీటీసీ శాంత జీవన్,గ్రామ పెద్ద మనుషులు,తదితరులు పాల్గొన్నారు.

## భూషణరావుపేటలో ఉపాధ్యాయుల బడిబాట

**ప్రజాపక్షం /కథలాపూర్ :** మండలంలోని భూషణరావుపేట గ్రామంలో గురువారం ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడి బాట ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచితంగా మధ్యాహ్న భోజనం యూనిఫామ్స్ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజయ్య,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు కంటి పరీక్షలు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/కథలాపూర్ :** వాహనాదారులు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కథలాపూర్ వైద్యాధికారి సింధుజ పేర్కొన్నారు.గురువారం కథలాపూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో అరైవ్ ఆ లైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసులకు,ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు.అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవికిరణ్, నేత్ర వైద్యుడు శ్రీధర్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరసన, నిరాహార దీక్ష

### టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్ పిలుపు



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర కేంద్ర జే ఏ సీ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ, డీఏ,పెం డింగ్ బిల్లులు, పాత పెన్షన్ మొదలగునవి సాధన కొరకై కార్యాచరణ ప్రకటించిన నేపథ్యం లో గురువారం రోజున పెద్దపల్లి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులందరూ సమావేశమై ఈనెల 17న ఉద్యోగులందరూ భోజన విరామంలో నల్ల బ్యాడ్జిలతో చేసే ధర్నా కార్యక్రమం,మే 5 వ తేదీన జరిగే నిరాహార దీక్షల గురించి జిల్లా కలెక్టర్‌కుఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులందరి సంతకాల తో ముందస్తుగా రిప్రెసెంటేషన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ. ఛైర్మన్ & పెద్దపల్లి జిల్లా టిఎన్‌జిఒఅధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల సాధన కొరకై రాష్ట్ర ఉద్యోగ జే ఏ సీ తలపెట్టిన ధర్నా కార్యక్రమం కొరకు జరుగుతున్న సన్నాహక కార్యక్రమానికి రాష్ట్ర జిఎసి కో కన్వీనర్ కట్కం రమేష్ హాజరుకావడం సంతోషకరంగా ఉందని,అన్ని సంఘాల ప్రతినిధులు హాజరు కావడం జరిగిందని, రేపు జరగబోయే ధర్నా కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ఉద్యోగులు అందరూ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని, తెలంగాణ ఉద్యమాన్ని మైమరిపించే విధంగా రేపటి నుండి ప్రారంభమయ్యే ఈ ఉద్యోగులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే అన్ని జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో రేపు జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ గారికి అందజేసిన రిప్రెసెంటేషన్ లో పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల విడుదల, తక్షణ నగదు రహిత ఆరోగ్య భద్రత, పాత పెన్షన్ అమలు లాంటి 4 ప్రధాన అంశాలతో పాటు పెండింగ్ లో ఉన్న 64 డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ & రాష్ట్ర జే ఏ సీ కో చైర్మన్ కట్కం రమేష్ గారు, టిజిఒ సంఘ బాధ్యులు బ్రహ్మానంద రెడ్డి, సాజిద్ అలీ,రవీంద్రనాథ్,టిఎన్‌జిఒజిల్లా సంఘ బాధ్యులు ఆడెపు శ్రీనివాస్, ఎర్ల కొముర‌య్య, శ్రీధర్, టిఎన్‌జిఒ పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, ఎస్ టి యు టి ఎస్ కార్యదర్శి మెరుగు సతీష్, టీఎస్ యూటీఎఫ్ కార్యదర్శి కాంపెల్లి లక్ష్మణ్, టీఆర్టీఎఫ్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సంతోష్ కుమార్, పిఆర్టియు తెలంగాణ కార్యదర్శి కిషన్, ఆర్ యు పి పి టిజి అధ్యక్షుడు కనకయ్య టిపిటిఎఫ్ అధ్యక్షులు పోచయ్య, 2003 డొఎస్‌సిఎఓఎస్ఎస్ కార్యదర్శి అప్పాల అంజయ్య,ఆర్ యు పిపిటిఎస్ అధ్యక్షులు జీగురు రవీందర్, రేవా అధ్యక్షులు కేతిపల్లి మహేందర్ రెడ్డి, కార్యదర్శి అల్లెంకి సత్యనారాయణ,టిఎన్‌జిఒ నాయకులు ప్రవీణ్,రాజమహేందర్, ప్రేమసాగర్,అరవింద్,శ్రీనివాస్, ప్రకాష్, శ్యామ్ లు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు కమిషనర్లు

**ప్రజాపక్షం/రామగిరి :**జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు ఎ.వై.భరత్ కుమార్, డా:కె.గోవర్ధన్ అన్నారు.గురువారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులతో ప్రయాస్, కోఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్లు ఎన్ సి డబ్ల్యుఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 19 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ ఎ.వై.భరత్ కుమార్ మాట్లాడుతూ కాగితరహిత సేవలు అందించడమే లక్ష్యంగా సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సికేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు, ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు.పెన్షన్ సిఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని అన్నారు.తదుపరి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగుల సిఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సిఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం రామగుండం రీజినల్ సిఎంపిఎఫ్ కమిషనర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎ.వై. భరత్ కుమార్ మొదటి సారి ఆర్.జి.త్రీ, ఏ.పి.ఏ ఏరియా కు విచ్చేసిన సందర్భంగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, సివిల్ ఇ.ఇ మనోజ్ కుమార్, డిప్యూటీ ఎఫ్.యం. శ్రీహర్ష, సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు, అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి, తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం మూర్ఖత్వం అని ఇలాంటి అహంకారపూరిత మాటలను మాట్లాడిన బిజెపిఎంపి తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. గురువారం వసంత మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం దశాబ్దాల పోరాట ఫలితమని తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థుల త్యాగ ఫలితం అని అన్నారు. భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పార్లమెంట్లో తెలంగాణపై విషం చిమ్ముతుంటే తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపిలుగా ఎన్నికైన 8 మంది బిజెపి ,8 మంది కాంగ్రెస్ ఎంపిలు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా ఎందుకు మౌనంగా కూర్చున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణను కించపరిచే విధంగా మాట్లాడిన తేజస్విని సూర్య తన మాటల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# నేరాలను త్వరితగతిన ఛేదించాలి :ఎస్‌పి

**ప్రజాపక్షం/జగిత్యాల:** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ




అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. వేసవి లో జరిగే దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తున్న "Arrive Alive" కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇటీవల జరిగిన శ్రీరామనవమి,రంజాన్,హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు.రానున్న బక్రీద్,హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ,జగిత్యాల,మెట్ పల్లి డిఎస్పి లు రఘు చందర్, రాములు,తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దయ్య, చిన్నయ్య విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో పెద్దయ్య చిన్నయ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని పెరిక కులస్తుల ఆరాధ్య దైవమైన చిన్నయ్య పెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపనలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పాల్గొని పూజలు నిర్వహించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలువేరు జ్యోతి లక్ష్మణ్, ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్,సీతంపేట సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదయ్య,మచ్చుపేటఉప సర్పంచ్ దొంతుల రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమారస్వామి వార్డు సభ్యులు కలవేన దేవరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, గొర్ల వెంకన్న గొర్ల కొమురయ్య,అలిశెట్టి రాంబాబు, గొర్ల వెంకటేష్, పెరికకుల సంఘ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించి ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలకు కలగజేయాలని ప్రార్థనలు చేయడం జరిగింది.

## భవిష్యత్తు నిర్ణయించేది చదువే

**ప్రజాపక్షం/మంథని :** క్రమ శిక్షణతో కూడిన ఉన్నత చదువులు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయని ప్రముఖ న్యాయవాది, మంథని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి 975 మార్కులు సాధించిన పెండ్యాల శ్రీనిధి ని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, మంథని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కే రఘోత్తం రెడ్డి లు గురువారం శ్రీనిధి ఇంటికి వెళ్లి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి శ్రీనిధి ఉన్నత మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. శ్రీనిధి సాంకేతిక విద్యలో రాణించి సివిల్ సర్వెంట్ కావాలని దీవించారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో బాధ్యతలు స్వీకరించిన జడ్జి

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో గురువారం అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఓ మహిళా జడ్జి బాధ్యతలు స్వీకరించారు.జగిత్యాల జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి గా నియమితులైన సి. సునీత రవీందర్ రెడ్డి లు మొదటి సారిగా కొండగట్టు అంజన్న ను దర్శించుకొని బాధ్యతలు చేపట్టారు.ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో జడ్జి దంపతులను ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ స్థానాచారి కపిందర్ జడ్జి దంపతులకు శేష వస్త్రం తో సత్కరించింది, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు, స్థానిక ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ రమణారెడ్డి, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పాషా, అజీమ్‌ల తల్లి మృతి పట్ల ఎమ్మెల్యే సంజయ్ సంతాపం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ఇటీవల మరణించిన మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అజీమ్‌ల తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి అజీమ్‌లను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి,కౌన్సిలర్ పురుషోత్తం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కిషోర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవ రెడ్డి, పూదరి సుధాకర్ గౌడ్, విష్ణు వర్ధన్, మేడిపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి,మొరపు తేజ,చిరంజీవి,ఫరూక్ బెగ్, జియా ఉల్ హక్,మురళి, వేముల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో డ్రైవర్లకు కంటి పరీక్షలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి,ఎస్సైలు గురుక మహేష్,మిర్యాల రవీందర్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని డ్రైవర్లకు ప్రభుత్వ ఆసుపత్రిలో కంటిచూపు పరీక్షలు జరిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆటో డ్రైవర్లకు,కారు డ్రైవర్లకు, గూడ్స్ వాహనాల డ్రైవర్లకు ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డా.తిరుపతి నేత్రపరీక్షలు నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ల కంటిచూపు మీద వారి జీవితంతోపాటు ప్రయాణికుల జీవితాలు ఆధారపడి ఉంటాయని,సమస్య ఉంటే అద్దాలతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవి, ధర్మపురి ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభను జయప్రదం చేయాలి

## మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్



**ప్రజాపక్షం/రాయికల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలు,జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని దిశా నిర్దేశం చేశారు.లక్ష మందితో జరగబోయే ఈ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో పార్టీని జగిత్యాల నుండే జైత్రయాత్రను ప్రారంభించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రాయికల్ పట్టణంలో 12 వార్డుల్లో ఇన్చార్జిలను ఏర్పాటుచేసి జన సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి కెసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిక,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, కేసీఆర్ సమక్షంలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి అనిల్,తురగ శ్రీధర్ రెడ్డి, మ్యాకల రమేష్,కొయ్యేడి మహిపాల్, రాకేష్ నాయక్, మారంపల్లి సాయికుమార్,మహేందర్, దాసరి గంగాధర్,ఏనుగందుల లింగం గౌడ్,బత్తిని భూమయ్య,షాకీర్,మొభిన్,శ్రీకాంత్,దిలీప్,కడకుంట్లనరేష్, బొంగుని భూమా గౌడ్,కట్ల నర్సయ్య, రామచంద్రం, విక్రమ్, వంశీ,తిరుపతి,రమేష్,నరేష్, షంషిర్,న వీన్,భూమ య్య, గణేష్,రమణ,రాజారెడ్డి, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "అరైవ్అలైవ్" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు.అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్సై మల్లేశం,తదితరులు ఉన్నారు.

# అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటోలను తనిఖీ చేసి డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్ఐ జి. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా డి ఐఓ అధికారి డాక్టర్ నరేంద్ర, వైద్యురాలు డాక్టర్ వనజలు కంటి పరీక్షలను నిర్వహించి వారికి సలహాలు సూచనలు అందించారు. రోడ్డు భద్రత కోసం వేగ పరిమితులు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ నవీన్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయభాస్కర్, స్టాఫ్ నర్స్ రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య గురువారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్, పిఎసిఎస్ ప్రత్యేక అధికారి మోరపాక శ్రీనివాస్,వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సర్పంచులు వెంకట్ రెడ్డి, వెంకటేష్, రాజేందర్, పోతవేణి కిషన్ గౌడ్,సురేందర్, రోం డ్ల రాజేశ్వరి రాజారెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,నాయకులు బాపురెడ్డి, కిరణ్, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,సరికేల మహిపాల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# క్షేమంగా మీ గమ్యాన్ని చేరండి: ఎస్ఐ సుదీర్ రావు



**ప్రజాపక్షం/రాయికల్ :** ప్రజలు, ఆటో డ్రైవర్లు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించిక్షేమంగా గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుదీర్ రావు అన్నారు.గురువారం రాయికల్ ఫోలీస్ స్టేషన్ ఆవరణలో యువత,ఆటో డ్రైవర్, ప్రజాప్రతినిధులకు అరైవ్ ఎ లైవ్ రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్,వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియోగించాలని సూచించారు.పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,కౌన్సిలర్ రాకేష్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,మచ్చ శేఖర్,బాపురపు రాజీవ్,సాయి,ఏఎస్ఐ సైఫోద్దీన్,పోలీస్ సిబ్బంది,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి సిసిరోడ్డు కోసం ఎమ్మెల్సీకి వినతి

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం తాట్లవాయి శ్రీ సీతారాముల వారి ఆలయానికి సిసి రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్సీ రమణకు గురువారం ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. తాట్లవాయి గ్రామంలో నుండి శ్రీ సీతారాముల ఆలయానికి సుమారు 500 మీటర్ల వరకు సిసి రోడ్ లేనందున వచ్చే భక్తులకు అసౌకర్యంగా ఉందని కావున తమరు దయతాల్చి ఆలయం వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాట్లవాయి సర్పంచ్ ఆకుల మల్లేశం, అల్యానాయక్ తండా సర్పంచ్ జ్యోతి లతోపాటు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండల పశుసంవర్ధక శాఖ ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం బోర్నపెల్లి గ్రామంలో 85 గోజాతి మరియు 152 గేదజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కోడిపిల్లి రాజవ్వ మరియు ఉప సర్పంచ్ వేల్పుల భూమేష్ మరియు పాడి రైతులు గుర్రం రాజేశం , రాగల సత్యం ,ఉప్పు లక్ష్మ ణ్ ,గుగ్గిళ్ళ రమేష్ ,గుగ్గిళ్ళ రాకేష్,అమెరిశెట్టి ఐలయ్య,నాళం రాజన్న, వాలే దయానంద్, పశు వైద్య సిబ్బంది శ్రీ మహమ్మద్ ,అజమ్ ఖాన్, పశు వైద్య గణాంక సహాయకులు శ్రీ గంగా చారి,జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ , ఖాళీక్ ,సంతోష్ ,గంగారం,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరిట వేధించడం సరికాదు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** కెడిసిసిబ్యాంకు ఉద్యోగులకు ఇచ్చిన ఇన్సెంటివ్, ఎక్స్ గ్రేషియా రికవరీ నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, నిబంధనల పేరిట కేడిసిసి ఉద్యోగులను వేధించడం సరికాదని కెడిసిసిబిబ్యాంకు ఉద్యోగులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కెడిసిసిబి బ్యాంకు ఉద్యోగులు బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించి భోజన విరామ సమయంలో బ్యాంకు ముందు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఇన్సెంటివ్ ఇచ్చిన ఏడాది తర్వాత రికవరీ చేస్తామనడం సరైనది కాదని తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ పిలుపునిచ్చిందన్నారు. నిరసన తెలిపిన వారిలో బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ చిలువేరి శ్రీనివాస్,సిబ్బంది శ్రావణ్, రంజిత్ ప్రవీణ్ ,యువరాజ్ ,తదితరులున్నారు.

## పెద్దపల్లిలో ఉచిత కంటివైద్య శిబిరం



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల సవేర ఆప్టికల్స్/లయన్స్ విజన్ సెంటర్ లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి మరియు అఫ్తాల్మిక్ ఆఫీసర్ Ln.అబ్దుల్ వాసే సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం అత్యాధునిక పరికరాలతో ప్రతి గురువారం రోజున విజయవంతంగా నిర్వహిస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ Ln.పూదరి దత్తాగౌడ్ తెలిపారు.కంటిలో పొర ఉన్నవారికి ఉచిత రవాణా భోజన వసతులతో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు.జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం



ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి నారాయణ పాల్గొన్నారు. అనంతరం 99 రోజుల ప్రణాళిక పై అధికారులు,ప్రజాప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యలు,భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి ఎస్ ఎస్ వరప్రసాద్, ఎంపీడీవో రామకృష్ణ, వైద్య అధికారిణి ఎల్. వనజ, ఎంఈఓ బండారి మధు, సర్పంచులు ఫోన్ కంటి వెంకట్, కాశి రెడ్డి భాస్కర్ రెడ్డి, భాషా శ్రవణ్, వాటర్ గ్రిడ్ ఏఈ మల్లేష్,ఇరిగేషన్ ఏఈ కవిత,పలువురు అధికారులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,సిఏలు,మహిళా సంఘాల సభ్యురాలు, పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకే 'అరైవ్ అలైవ్'



ప్రజాపక్షం /మెట్‌పలి:రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ ఏ. రాములు మాట్లాడుతూ రోడ్డు భద్రతలో డ్రైవర్ల ఆరోగ్యం ముఖ్యమని అన్నారు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, దీర్ఘదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సీఐ వి. అనిల్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎస్ఐ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు.మెట్‌పల్లిలోని సాయి శ్రీనివాస్ ఐ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. వైద్యులు 108 మంది డ్రైవర్లకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచిత చికిత్స అందించారు.డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం




ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశాన్ని ముస్కు శ్యామ్ సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అధికారులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికేనని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడమే లక్షమన్నారు.అనంతరం వివిధ శాఖల అధికారులు గ్రామాల వారిగా చేపట్టిన అభివృద్ధి పనులు రైతు భరోసా ,రైతు రుణ మాఫీ ,ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు,మహాలక్ష్మి పథకం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాల అర్హుల వివరాలు తెలిపారు .గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు, తాగునీరు వంటి కనీస సౌకర్యాల సమస్యలపై మండల అధికారులతో చర్చించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు ,స్పెషల్ ఆఫీసర్ కిషోర్,ఎంపీ ఓ ప్రదీప్ కుమార్,తహసిల్దార్ మజీద్,స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్,పి ఆర్ ఏ ఈ కళ్యాణ్ రెడ్డి,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ లక్ష్మీ ప్రసన్న,మండల విద్యాధికారి చెరుకు రాజన్న ,వ్యవసాయ అధికారిని కరుణ,మండల వైద్యాధికారి శ్రీకాంత్,గ్రిడ్ ఏఈ సాయి కిరణ్ ,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్,సీసీ గంగాధర్ ,సర్పంచ్లు ,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మహిళా సంఘాల సభ్యులు , పాల్గొన్నారు .

## 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాడుతాం



ప్రజాపక్షం /ముస్తాబాద్ : బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా ముస్తాబాద్ చెందిన నాళ్ల చారి నియమించినట్లు బీసీ సాధికారిక సంఘం యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా నాళ్ల చారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కి ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పులాసు నరేందర్ కి స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మింగన్ మనోహర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్నటువంటి కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యత కోసం వారి హక్కుల సాధన కోసం సోషల్ మీడియా వేదిక ద్వారా నిరంతరం ప్రశ్నిస్తామన్నారు బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా బీసీ స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఏకం చేస్తూ రాష్ట్రంలోనే ఒక సృజనాత్మక మార్పుకు వేదిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ వివిధ జిల్లాల్లో సభలు సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్, దీటి నరసింహులు, కోడే శ్రీనివాస్, అక్కపెల్లి సంతోష్, విద్యాధర్, తుమ్మనపల్లి శేఖర్, సంజీవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నరేంద్ర చారి, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాపక్షం/కోరుట్ల : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ ఉల్ అహద్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రభుత్వ రెవెన్యూ, విద్యాశాఖ, వైద్యశాఖ,విద్యుత్ అధికారులు, మున్సిపల్ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.మున్సిపల్ కమిషనర్ రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధికారులు శాఖల వారిగా నివేదికలను అందించారు.ప్రభుత్వ పరంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపైన శాఖల వారిగా వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహా లక్ష్మీ పథకం,గృహ జ్యోతి, సన్న బియ్యం,చేయూత ఫించను,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, మహిళలకు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, నూతన రేషన్ కార్డులు,ఆరోగ్యం, వైద్య, విద్యపై సంబంధిత శాఖల అధికారులు నివేదికలు సమర్పించి వివరాలను వెల్లడించారు.రాబోవు రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తామని, తప్పకుండా పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందుతాయని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు.రాబోవు విద్యా సంవత్సరం నుండి పాఠశాల, ఇంటర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం బ్రేక్ ఫాస్టుతోపాటు మధ్యాహ్న భోజనమును అందిస్తుందని తెలిపారు. ఆర్థో వికలాంగులకు వాహనాలను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. కోరుట్ల పట్టణంలో ఎలాంటి అవసరాలున్నా అధికారుల దృష్టికి వార్డు కౌన్సిలర్లు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, విద్యుత్ అధికారులు, విద్యాశాఖ, వైద్యశాఖ అధికారులు, పట్టణ మహిళా సంఘాలు,సామాజిక కార్యకర్తలు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త కోర్టు ప్రారంభంతో ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు

ప్రజాపక్షం/పెద్దపలి:పెద్దపల్లి జిల్లాలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నూతనంగా ఏర్పాటు చేయబడిన సందర్భంగా,రేపు ఏప్రిల్ 17న ఉదయం 9.30 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడనుందని ప్రధాన జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి సునీత కుంచాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ(పెద్దపల్లి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి) ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో కోర్టును ప్రారంభించనున్నారని,ఇతర గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.ఈ నూతన కోర్టు ప్రారంభంతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని,జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసి ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా ప్రధాన జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపి నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం



ప్రజాపక్షం /ముస్తాబాద్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎంపీ నిధుల ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అవసరాలను తీర్చేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, తమ గ్రామ అభివృద్ధికి ఇది ముందడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ముస్తాబాద్ గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, బిజెపి జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మండల ఉపాధ్యక్షులు చీకోటి మహేష్, పోత్గల్ ఉపసర్పంచ్ కోల కృష్ణా, పున్నం అనిల్ మండల మరియు బిజెపి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికపై మున్సిపల్ స్థాయి సమావేశం

ప్రజాపక్షం/మెట్‌పలి:ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లిలో మున్సిపల్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు,ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, మండల కార్యాలయ అధికారులు, ఎంఈఓ,ఆర్పీలు, మహిళలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ సేవలను మహిళలు విస్తృతంగా వినియోగించుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలు సొంత ఇంటి యజమానులు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని,ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

**ప్రజాపక్షం/ తలమడుగుః** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తలమడుగు తహసీల్దార్ రాజ్ మోహన్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్, ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ష్యూర్ ఎన్జీవో సంస్థ రూపొందించిన అవగాహన కరపత్రాలను అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఎంపీడీఓ శంకర్, ఎం ఈఓ వెంకట్ రావు, ఎస్సై రాధిక, ఏఈ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ, పశు వైద్యాధికారి లావణ్య, డాక్టర్ హరీష్, ఎన్జీవో సూపర్‌వైజర్ సంపత్ కిరణ్ పాల్గొన్నారు.

## దేశంలో హత్యల కంటే రోడ్డు ప్రమాదాలే ఎక్కువ

### అదనపు డిజిపి అనిల్ కుమార్

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్ః** దేశంలో హత్యల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డాక్టర్ అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు డీజీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రధానంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల చిన్న ప్రమాదాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని, ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.

## పరిశోధనల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/ ఉట్నూర్ః** విద్యార్థులు చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి సారించాలని పులువురు వక్తలు సూచించారు. ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'గిరిజన వికాసం సమగ్ర వ్యూహాలు' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్, ప్రొఫెసర్లు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఉట్నూరులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 150 మంది అభ్యర్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించగా, వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శన, సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్ః** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో మున్సిపల్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ రాజు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను వివరించగా, ఆయా శాఖల అధికారులు వార్డుల వారీగా చేపట్టిన ప్రగతి నివేదికలను సమర్పించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అలాగే గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి, మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. చైర్‌పర్సన్ అనూష మాట్లాడుతూ.. 99 రోజుల



కార్యాచరణలో భాగంగా ప్రతి శాఖ పనితీరుపై అవగాహన కల్పిస్తున్నామని, అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, తహసీల్దార్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ నరేందర్, ఎల్డీఎం ఉత్పల్ కుమార్, కౌన్సిలర్లు అన్నపూర్ణ, స్వాతి, జ్యోతి, చరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెనలో ఆగని అక్రమ మద్యం అమ్మకాలు

**ప్రజాపక్షం / రెబ్బెన :** రెబ్బెన మండలంలో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామగ్రామాన వెలుస్తున్న బెల్టు షాపుల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యంతో యువత భవిష్యత్తు నాశనమవడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది. మండలంలోని ప్రతి గల్లీలో బెల్టు షాపులు ఉండటంతో సామాన్యులకు మద్యం సులభంగా అందుబాటులోకి వచ్చింది. ఊర్లోనే మద్యం దొరుకుతుండటంతో చిన్నపాటి గొడవలు జరిగినా, స్నేహితుల పుట్టినరోజు వేడుకలైనా మద్యం సేవించడం పరిపాటిగా మారింది. చేతిలో డబ్బులు లేకున్నా అప్పుగా ఇస్తుండటంతో కూలీలు, యువకులు మద్యానికి బానిసలవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఈ వ్యసనం బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ బెల్టు షాపులను పూర్తిగా నియంత్రిస్తే, మద్యం తాగే వారి సంఖ్య 60 శాతం నుండి 20 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. మండల కేంద్రానికి వెళ్లి తాగే





ఓపిక లేని వారు, వాహనాలు నడపలేని వారు మద్యానికి దూరంగా ఉండటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయి. మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్దలను కోల్పోయి ఎన్నో ఇళ్లు చీకటిమయమవుతున్నాయి. పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులలో అధిక శాతం మద్యం సేవించి భార్యాపిల్లలను వేధించేవే ఉంటున్నాయి. అధికారులు స్పందించి అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని, బెల్టు షాపులను శాశ్వతంగా మూసివేసి కుటుంబాల్లో వెలుగులు నింపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# క్యాన్సర్‌పై ముందస్తు జాగ్రత్తలే ప్రాణ రక్షణ

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ప్రాణాంతక వ్యాధిగా భావించే క్యాన్సర్‌పై సమయానికి అవగాహణ పెంపొందించుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చని యశోదా ఆసుపత్రి సికింద్రాబాద్ వైద్యులు డాక్టర్ సందీప్ కుమార్ అన్నారు. గురువారం మంచిర్యాలలో యశోదా ఆసుపత్రి పిఆర్ఓ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించి క్యాన్సర్ అవగాహణ కార్యక్రమంలో పాల్గోన్న క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ తుల సందీప్‌కుమార్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. చాలా మంది చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యాధి తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. శరీరంలో ఎలాంటి అసాధారణ మార్పులు కనిపించినా ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆధునిక జీవనశైలి, అశ్రద్ధ పూర్వక ఆహారపు అలవాట్లు , ఒత్తిడి వంటి అంశాలు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సమతుల్య జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా పొగాకు, గుట్కా మద్యం వంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మహిళల్లో స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో వారు నిర్థిష్ట వ్యవధిలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. అదే విధంగా వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్యాన్సర్ చికిత్సలో ఆధునిక వైద్య సాంకేతికతల వల్ల మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. భయపడకుండా సమయానికి చికిత్స తీసుకోవాలని ప్రజలకు ధైర్యం చెప్పారు. ముఖ్యంగా ఆధునిక రేడియేషన్ చికిత్సను ఉపయోగించి హైపవర్‌సైట్ వంటి ఆధునిక యంత్రాల ద్వారా క్యాన్సర్ కణాలపై ఖచ్చితంగా లక్ష్యసాధన చేసి ఆరోగ్యకర కణాలకు నష్టం తక్కువగా ఉండే విధంగా చికిత్స అందించడం సాధ్యమవుతుందని వివరించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం / కౌటాల:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ఐ చంద్రశేఖర్ కోరారు. గురువారం కౌటాల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పాఠశాల బస్సులను తనిఖీ చేశారు. బస్సుల ఫిట్‌నెస్, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఇన్సూరెన్స్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 12న విద్యా సంవత్సరం పునప్రారంభమయ్యే నేపథ్యంలో పాఠశాలలో రెండు మూడు రోజుల ముందు శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని , జూన్ ఐదువ తేదీ నుండి 15 వ తేదీ వరకు మరొక దశలో వైద్య శాఖ చర్యలు కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో మందులు, ద్రావణాలు , పడకలు సమృద్ధిగా ఉన్నాయని మండల స్థాయిలో సిబ్బంది రోగులకు తగిన సేవలు అందించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామలలో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కీటక దళిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం దోమల వృద్ధిని అరికట్టడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించడం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పాఠశాలలో దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. నివాసాలలో దోమతెరలు, ఇంటి కిటికీలకు జాలీలు వాడటం, ఇంటి ఆవరణలో నీళ్ళ కుండీలు, బావుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. బోదకాలు నివారణకు జిల్లాలో సంవత్సరానికి ఒక మోతాదు డిఇసి మాత్రలు వాడటం వ్యాధి గ్రస్తులకు ఉపశమనం కలిగిస్తుందని, జిల్లాలో కీటక జనతా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లాలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు వైద్య చికిత్స అందించాలని తెలిపారు. వేసవి అయనందున వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ప్రజలకు అవగాహణ కల్పించాలని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆ సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేలా వివరించాలని అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు గొడుగు, తెల్లటి నూలు వదులు దస్తులు ధరించాలని తలపై తోటి, రుమాలు ధరించాలని తెలిపారు. ఉదయం 11 గంటలలోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే ఆరు బయట పని చేసుకోవాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి చేర్చాలని, 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం కార్యక్రమం సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ అనిత, జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్‌రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వేదవ్యాస్, హబ్ ప్రతినిధి డాక్టర్ శిల్ప , డిపిఓ ప్రశాంతి, సబ్ యూనిట్ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంటిఎస్ శ్రీనివాస్, కిరణ్, ఆర్ఎస్ పద్మ వసుమతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిబ్బంది హాజరయ్యారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ

**ప్రజాపక్షం/ తలమడుగుః** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో గురువారం మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించారు. ఎంపీడీఓ శంకర్, తహసీల్దార్ రాజ్ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు 99 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సమర్పించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషణ మాసం' పురస్కరించుకుని మండలంలోని గర్భిణులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. వారికి చీరె సారెలు, పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి, ఎంఈఓ వెంకట్ రావు, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఎస్సై రాధిక, ఏపీఎం చంద్రశేఖర్, డాక్టర్ హరీష్, వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి, పశు వైద్యాధికారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## అగర్‌గూడలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ఎమ్మెల్సీ దండే విఠల్,

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండలం అగర్‌గూడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో బెజ్జూర్ జట్టు విజేతగా నిలవగా, అగర్‌గూడ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు 30,000 రూపాయలు, రన్నరప్ జట్టుకు 20,000 రూపాయల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సముద్రాల సరిత రాజన్న, సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి రాజు, స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 నుండి టాస్ పరీక్షలు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** టాస్ ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షలు ఈ నెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలోని బెల్లంపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బజార్ ఏరియా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంక్లైన్ నంబర్ 2లలో పరీక్ష కేంద్రాలు, మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్‌బిహెచ్‌వి ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, సాయికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 28 వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## రైతు బిడ్డ స్టేట్ ర్యాంక్ సాధించడంతో ఘన సన్మానం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం గ్రామం గడ్ చందా కు చెందిన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా కనబరించింది ఎంపీసీ విభాగంలో 1000కి 991 మార్కులు సాధించింది తన సత్త చాటింది జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థలో చదువుకున్న ఆత్రుత మార్కులతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపుప పొందింది ఇంకా పై స్థాయికి ఎదగాలని గ్రామస్తులు కోరుకుంటూ ఘనంగా సన్మానం చేశారు.సర్పంచ్ కరిపే శోభా శ్యాంసుందర్ మాజీ సర్పంచ్ వెంకట్రావు మాజీ ఎంపీటిసి సాయన్న మాజీ ఎంపిటిసి జీవన్ మాజీ ఎంపిటిసి సర్పంచ్ గంగన్న కోపరేట్ బ్యాంక్ చైర్మన్ రత్నాకర్ రావు విడిసి పెద్దలు దేవేందర్ భూమన్న ఎర్ర ముత్తన్న వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి

కిషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి

**ప్రజాపక్షం / హాజీపూర్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ లక్ష్యాలను అధికారులు చిత్తశుద్ధితో సాధించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, మండల స్పెషల్ అధికారి కిషన్ ఆదేశించారు. గురువారం హాజీపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో అందిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, తాగునీరు వంటి అంశాలపై అధికారులు పురోగతిని వివరించారు. దొనబండ నుండి పెద్దంపేట వరకు రహదారి నిర్మాణానికి 413 లక్షల రూపాయలు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ అన్వర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కిషన్ ఆదేశించారు. తాగునీటి సమస్యలపై ఫిర్యాదులు వస్తే అధికారులు వెంటనే స్పందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని హార్టీకల్చర్ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, హౌసింగ్ పీడీ బన్సీలాల్, డీఎల్పీవో ధర్మరాణి, ఎంపీవో సుమన్, మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

**ప్రజాపక్షం / కేరమెరి :** కేరమెరి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు సమీక్షించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనపై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు త్వరితగతిన అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. గ్రామాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని అధికారులు కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఎంపివో సాయిరాం గౌడ్, తహసిల్దార్ సంతోష్, ఎస్ఐ మధుకర్, ఎంఈఓ ప్రకాష్, ఏఓ యోగేందర్, విద్యుత్ ఏఈ రమేష్, వెటర్నరీ వైద్యాధికారి సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వర్, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## 'ప్రజాపాలన' కార్యక్రమం భాగంగా మండల స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలోని వనల్పడ్ మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి వివిధ శాఖల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముఖ్య అతిథిగా ఏఎంసి చైర్మన్ ఆనందరావు పాటిల్ హాజరయ్యారు.అలాగే ఎంపిడీవో,తహసీల్దార్ కూడా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.మండలంలోని సర్పంచ్లు కూడా పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ డా.రఘునాథ్ మాట్లాడుతూ,ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం అమలు చేస్తున్న డి.ఓ.ఎస్.టీ () విధానం గురించి వివరించారు.విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా సులభంగా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలు పొందే విధంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన ప్రశంసించారు. ఎంపిక చేసుకోవాలని సూచించారు.డా.భీమారావు, డా.ఎం. శంకర్, రాజు,డా.కల్పన డా.నాహెడా,రాజయ్య,పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇదివరకే నిర్మల్,సారంగాపూర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు.సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడటంతో కొత్తగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అవుతున్నట్లు తెలిపారు.నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 19 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వానికి గతంలో లేఖ రాసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు.పంట దిగుబడి మేరకు ఇంకా అవసరమైన ప్రాంతాల్లో మిగతా కొనుగోలు కేంద్రాలు సైతం ఏర్పాటు చేయాలని,అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తో సైతం మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మద్దతు ధరకు విక్రయించకోవాలని సూచించారు.ప్రవేటు వ్యక్తులకు,దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు.

## పట్టణ అభివృద్ధికి ప్రతిపక్షం సహకరించాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ముఖ్యమం త్రి ప్రత్యేక నిధులు 15 కోట్లతో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనుల ప్రతిపాదనను కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు.నిర్మల మున్సిపల్ పాలక వర్గం ఒక వార్డును అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెల్లడం లేదని,పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపేందుకు పనిచేస్తుందని అన్నారు.



## భూభారతిలో 'విరాసత్'కు అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/ నేరడిగొండః** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'భూభారతి' పోర్టల్‌లో విరాసత్ కోసం ప్రత్యేక కాలమ్‌ను కేటాయించాలని జిల్లా నాయకులు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నేరడిగొండలో నిర్వహించిన 'ప్రజా పాలన' సమావేశంలో ఆయన ప్రసంగించారు. గిరిజనులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారసత్వ పట్టాలు పొందేలా ఆటోమేటిక్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. అలాగే పోడు భూముల పట్టాల పంపిణీ, విద్యుత్ సమస్యల పరిష్కారం, ఆసరా పెన్షన్ల మంజూరుపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పోర్టల్ లోపాల వల్ల సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులను రెవెన్యూ పరంగా ఆదుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పిట్లంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/పిట్లంః** పిట్లం మండలకేంద్రంలో గురువారం డీసీసీ చైర్మెన్ ఏలే మల్లిఖార్జున్ చలివేంద్రం ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మెన్ శపథం రెడ్డి వారి తండ్రి పరమసంత్ పరమదయాళ్, శ్రీశ్రీశ్రీ ముకుంద్‌రెడ్డి మహారాజ్ వారి జ్ఞాపకార్ధం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డీసీసీ వైస్ చైర్మెన్ చింతల సాయిరెడ్డి, పిట్లం సర్పంచు కుమ్మరి చంద్రశేఖర్, ఉపసర్పంచు అవేజ్‌బేగ్, సీనియర్ నాయకులు రామిరెడ్డి, మోయిన్, మోహన్‌రెడ్డి, నవీన్, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పిట్లంః** పిట్లం మండలకేంద్రంలో గురువారం గొల్ల శ్రీనివాస్ బాగయ్య(30) అనే వ్యక్తి పిట్లంలోని పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుడు శ్రీనివాస్ గత కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొంది, తాను చనిపోతాననంటూ కుటుంబీకులతో అప్పుడప్పుడు చెప్తూ ఉండేవాడని, ఈ క్రమంలో గురువారం తాను ఇంట్లో నుండి బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్ళి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుని తండ్రి బాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో దేశంలోని మెజారిటీ బిసి మహిళలకు సబ్ కోటా 16.5 శాతం కల్పించాలని గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు డిమాండ్ చేశారు. మహిళా బిల్లు పేరుతో అగ్రకులాలకు రాజ్యాధికారం కట్టబెట్టాలనే కుట్రలో భాగమే ఈ మహిళా బిల్లు అని ఆరోపించారు. ఈ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని లేనిచో రాబోయే రోజుల్లో బిసి వ్యతిరేక పార్టీలకు తమ ఓట్ల ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు గోపతి లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలో రోజు రోజుకు ఎండ వేడిమి పెరిగిపోతుండటంతో అత్యవసరంగా బటకు వచ్చిన వారికి దాహార్తిని తీర్చి చల్లని మంచినీటిని అందించడానికి మంచిర్యాల వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలోని వాసవిమెడికల్ ముందు చల్లని మంచినీటిని జనాలకు అందజేయడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రంను వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, మంచిర్యాల వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే రైల్వే ఫ్లైఓవర్ వంతెన వద్ద , కూరగాయల మార్కెట్ ఏరియాలో మరోకటి చలివేంద్రాలను ఏర్పాటు చేసిన చల్లని మినరల్ నీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు వాసవిమెడికల్ అధినేత కొండ ప్రసాద్, కొండ కార్తీక్ ల సహకారంతో వాసవిమెడికల్ ముందు చలివేంద్రంను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని వల్ల మార్కెట్ ఏరియాతో పాటు ప్రధాన చౌరస్తాలోని వ్యాపారస్తులకు, దుకాణాలకు వచ్చే వారందరికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## మండల స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించామని కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన అనేక అంశాలను ప్రజలకు వివరించారు. వివిధ శాఖల అధికారులు వారి ప్రగతి ప్రణాళికను చదివి వినిపించారు. రోడ్డు భద్ర త ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సంటి లత నర్సయ్య, కౌన్సిలర్లు లత, సతీష్, సందీప్, రవి, అంజుమ్‌అలీ, సంగ్యానాయక్, నాగేంద్ర బాబు, నర్సయ్య, అధికారులు, పాల్గొన్నారు.

## అత్యున్నత మార్కులతో క్షత్రియ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సీబీఎస్ఈ 202526 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో క్షత్రియ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబడిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో విద్యార్థులు తమ స్వీయ అనుభవాలను, అధ్యాపకుల కృషిని తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశాను. ఏనుగు ప్రణతి 483/500 మార్కులతో ప్రథమ స్థానం, ముకుంద్ హర్షిణి 462/500 లతో ద్వితీయ స్థానాన్ని (బెస్టాఫ్ 5 అవుట్ ఆఫ్ 6 సబ్జెక్ట్స్) పొందినారని, ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలను సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో స్ఫూర్తివంతమైన ప్రణాళికను రూపొందించుకుని మరింత మెరుగైన ఫలితాలను సాధిస్తామని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య, సంస్కారవంతమైన నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో క్షతిరయ పాఠశాలను స్థాపించామన్నారు. ఇట్టి ఫలితాలకు విశేష కృషికి పాటుపడిన ప్రతిఒక్కరిని అభినందించారు.

## ముగిసిన న్యాయవాద సొసైటీ నామినేషన్ ప్రక్రియ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా న్యాయవాదుల సహకార పరస్పర సొసైటీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారంతో ముగిసిందని ఎన్నికల అధికారి ఎం.జగన్మోహన్‌గౌడ్, సహాయ అధికారి పులి జైపాల్‌లు తెలిపారు. 4 ఎలకెటడ్ డైరక్టర్ పోస్టులకు 5 గురు న్యాయవాదులు నర్సారెడ్డి, సాయిరెడి, రెంజర్ల సురేష్, దిలీప్ మెహ్రానానంద్ పవార్ నామినేషన్లు వచ్చాయని గురువారంతో నామినేషన్ ప్రక్రియ ముగిసిందని 17న స్క్రూటినీ, 18. 20న ఉపసంహరణ ఉంటాయని 24న ఎన్నికలు ఉంటాయని తెలిపారు.

## ప్రారంభమైన డిగ్రీ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకై దోస్త్ నోటిఫికేషన్ విడుదలైనందున మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ అడ్మిషన్స్‌లో మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంచుకోవాలన్నారు. నూతన భవనంలో డిజిటల్ క్లాస్ రూమ్‌లు డిజిటల్ లైబ్రరీ సైన్స్ లాబ్ కంప్యూటర్ ల్యాబ్ లు అన్నీ కోర్సులు అన్నీ మీడియాలు నెట్ సెట్ పిహెచ్‌డిలో 20సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బైంసా వశిష్ట విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ జిల్లా బైంసా మండల కేంద్రంలోని వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారు.విద్యార్థులు సాధించిన ఈ ఘనతను పురస్కరించుకుని గురువారం కళాశాల ప్రాంగణంలో విజేతలను,వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ముఖ్యంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.మహాలక్ష్మి 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి కళాశాల పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టారు.అలాగే బైపీసీ విభాగంలో డి.వర్ష(944),ఎస్.ప్రతిక్ష(926)ఎల్.ఖుషి(918) ఏ,మహిత అత్యధిక మార్కులతో తమ సత్తా చాటారు.ప్రథమ సంవత్సర ఫలితాల్లోనూ విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు.బైపీసీలో ఉమే ఐమాన్ 440కి గాను 437 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలవగా,అమూల్య (425),ఎంపీసీ విభాగంలో శ్రీదుర్గా (445),ఎస్.అక్షయ్(439),ఆర్షిని ఫాతిమా(438) మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వి.సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ,విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.తమ పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందన్నారు.క్రమశిక్షణ,తపనతో చదువుపై దృష్టి సారిస్తే అత్యుత్తమ ఉద్యోగాలు సాధించవచ్చని ఆయన సూచించారు.440 మార్కులకు గాను 437 మార్కులు సాధించిన ఉమే ఐమాన్ పట్టుదలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.అనంతరం ప్రిన్సిపాల్ వెంకటేష్,అధ్యాపక బృందం సభ్యులు ధర్మపురి,గంగాధర్,రాజు,సంతోష్,తో కలిసి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను,వారిని ప్రోత్సహించిన అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల విజయానికి కారణమైన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపి తేజస్వీ సూర్యపై చర్యలు తీసుకుని పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు పూర్తిగా అవివేకపూరితమైవని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా ఉన్నాయన్నారు. రాజ్యాంగబద్ధంగా చట్టాలకు లోబడి పార్లమెంట్ ప్రక్రియ ద్వారా ఒక రాష్ట్రం ఏర్పడటాన్ని దేశ విభజనతో ముడిపెట్టి శత్రు దేశమైన పాకిస్తాన్‌తో పోల్చడం క్షమించరాని నేరమని, ఇది దేశ ద్రోహానికి సమానమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ధీర్ఘకాల పోరాటం, వేలాది అమరుల త్యాగాలను అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేసిన ఎంపిపై వెంటనే చర్యలు తీసుకుని పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాకుండా తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తేజస్వీ సూర్యను కోరారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తుండటాన్ని బీజేపీ తట్టుకోలేకపోతోందని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య అహంకారపూరిత వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటును ఇండియాపాకిస్థాన్ విభజనతో పోల్చడమంటే పార్లమెంట్‌ను 140 కోట్ల దేశ ప్రజలను అవమానపర్చడమేనన్నారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు అదే తరహాలో ఉంటే విభజన బిల్లుకు అప్పట్లో బీజేపీ ఎందుకు మద్దతు తెలిపిందని ప్రశ్నించారు. పిఎం మోడీ కూడా గతంలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. నాడు మోడీ అయినా, నేడు తేజస్వి సూర్య అయినా తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపర్చారన్నారు. తెలంగాణ నుండి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి, సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు సహకరించరని, బీజేపీ నేతలు కొరవితో తలగోక్కోవద్దని తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.

## డాక్టర్ విశారదన్ మహరాజ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** డాక్టర్ విశారదన్ మహరాజ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా మాదిగ జాగృతి సంఘం, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జాక్ జిల్లా అధ్యక్షులు సరికల రమేష్ మహరాజ్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 15న బుధవారం వికారాబాద్ జిల్లా కాడ్లాపూర్ రాపూర్ గ్రామాల నిరుపేద రైతుల భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపి ధర్మ సమాజ్ పార్టీ అదినేత, బడుగు బలహీన వర్గాల రక్షణకై పోరాడుతున్న డాక్టర్ విశారదన్ మహరాజ్ శాంతియుతంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా వికారాబాద్ జిల్లా పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఖండిస్తున్నామని అన్నారు. శాంతియుతంగా ప్రజాస్వామ్యంలో సమస్యలను ఎదుర్కొనుటకు సత్యాగ్రహమే




ముఖ్యమని శాంతియుతంగా చేస్తున్న దర్నాను పోలీసులు డాక్టర్ విశారదన్ మహరాజ్ పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తు ఈడ్చుకుని పోవటం సరికాదన్నారు. డాక్టర్ విశారదన్ మహరాజ్ పట్ల అగౌరవంగా ప్రవర్తించిన పోలీసులు వెంటనే బేషరతుగా విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర స్థాయిలో పోరాటాలు ఉధృతం చేస్తామని మాదిగ జాగృతి సంఘం, ధర్మసమాజ్ పార్టీ వెనుకాడబోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి

### పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి ఒక్కరు కృసి చేయాలని పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. గురువారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాపిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో / అంబులెన్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ద్వారా రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సింగ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతి వేగం, మద్యంసేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ పోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనన్నారు.

## చదువుతోనే భవిష్యత్

### బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణంరాజు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** చదువుతోనే అన్ని రంగాల్లో ముందుకు సాగుతారని వ్యక్తిని శక్తిగా మార్చే ఉన్న ఏకైక అస్త్రం విద్యాఅని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణంరాజు అన్నారు.గురువారం ఇటీవల విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కూలకు గాను 993 మార్కులు సాధించిన విద్యార్థిని బిజ్జారపు శ్రీ హర్ష బైపిసి విభాగంలో సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమంగా నిలిచింది,అంతేకాకుండా కాలేజీ టాపర్ గా స్థానం సంపాదించుకుంది ఈ చిన్నారి.బిజ్జారపు శేషగిరి రాజు,సృజన దంపతుల విద్యార్థిని ఎస్ఆర్ బాలికల కళాశాల నిర్మల్ చదువుకోవడం చాలా సంతోషమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని బిసి సంక్షేమ సంఘం నాయకులు శాలువతో సత్కరించి సావిత్రి బాయి పూలే చిత్రపటాని ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కో కన్వీనర్లు కత్రోజు,అశోక్ చారి,సిరికొండ రమేష్,జింక లక్ష్మి నారాయణ కొత్తురు కిషన్,అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు,గోనె,రాజు,కిరణ్,రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అడ్మిషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు డిగ్రీ కళాశాలలో జాయిన్ కావటానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్.సతీష్ తెలిపారు. డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన దోస్త్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. కళాశాలలో బిఎ (హెచ్‌ఈడీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్), బికాం (కంప్యూటర్స్), బిఎస్సీ (ఎంపీసీఎస్ అండ్ ఎంపీసీ), బిఎస్సీ (బీజడ్‌సీ) గ్రూప్‌ల యందు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 9848581970 ను సంప్రదించాలన్నారు.

## చెక్కుల పంపిణీలో సర్పంచ్‌లపై వివక్ష తగదు

### ఎడపల్లి సర్పంచ్ రాంచందర్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో స్థానిక సర్పంచుల వివక్ష చూపడం సరికాదని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన మండల స్థాయి సమావేశంలో ఆయన ఇతర సర్పంచులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం రిలీఫ్ ఫండ్ అనేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినదని, అది ఏ ఒక్క రాజకీయ పార్టీకో చెందిన ఆర్థిక సహాయం కాదని రాంచందర్ స్పష్టం చేశారు. వీటి పంపిణీలో ప్రతి ప్రజాప్రతినిధికి భాగస్వామ్యం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. దీనిపై ప్రశ్నిస్తే ఇది తమ పార్టీ పంపిణీ అని సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. చెక్కులను ఎంపిడిఓ ల ద్వారా కాని లేదా నేరుగా గ్రామ పంచాయతీల ద్వారా కాని పంపిణీ చేయాలని, అప్పుడే పారదర్శకత ఉంటుందని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం స్థానిక కార్పొరేటర్లను, ప్రజాప్రతినిధులను కలుపుకొని వెళ్తున్నారు. కానీ ఎడపల్లి మండలంలో మాత్రం కొందరు నాయకులు ఇందుకు భిన్నంగా వ్యవహరించడం శోభనీయమని కందగట్ల రాంచందర్ పేర్కొన్నారు. కానీ ఎడపల్లి మండలంలో మాత్రం కొందరు నాయకులు ఇందుకు భిన్నంగా వ్యవహరించడం శోభనీయమని కందగట్ల రాంచందర్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ జెఎసి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి అనుమతినివ్వాలని జెఏసి జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం అందజేశామని ఎంప్లాయిస్ జెఏసి జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు టిజీఈజెఏసి జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించబోయే కార్యక్రమానికి అనుమతి కోరామన్నారు. నేతికంట శేఖర్, జాకీర్ హుస్సేన్, వి.సుధాకర్, జాఫర్ హుస్సేన్, ఎ.శివకుమార్, అశ్విన్, ఎన్.మారుతి, గీతా రెడ్డి, సునీల్‌కుమార్, స్వామి, విజయలక్ష్మి, శ్రీవేణి, భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.